



ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 18
పేజీలు : 3

శుక్రవారం, ఆగస్టు15, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# నేరాల "సృష్టి"

## -మిత్రులతో కలిసి డాక్టర్ నమ్రత దందాలు

## -ఖమ్మంతో లింకులు..?



-

**నిందితుల్లో ఎక్కువమంది మహిళలు**

**-ఖమ్మంతో లింకులు**

**టి మీడియా, ఆగస్ట్ 14,హైదరాబాద్ /ఖమ్మం బ్యూరో :** హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన సృష్టి సరోగసీ కేసును సిట్‌కు బదిలీ చేస్తున్నట్టు నార్త్‌జోన్ డీసీపీ రశ్మి పెరుమాళ్ చెప్పారు. తన కార్యాలయంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ కేసులో ఇప్పటి వరకు 25 మందిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. వీరిలో వైద్యులు, ఏజెంట్లు ఉన్నారని వివరించారు. డాక్టర్ నమ్రతపై అక్రమ సరోగసీ, చైల్డ్ ట్రాఫికింగ్ కింద 8 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. ఈ కేసులో చాలామంది వైద్యుల ప్రమేయం ఉన్నదని, తన బ్యాచ్‌మేట్లలో కొందరి సహకారంతో నమత్ర ఈ దందాకు పాల్పడినట్టు గుర్తించామని డీసీపీ పేర్కొన్నారు.

వారి పాత్రపైనా లోతైన దర్యాప్తు జరుగుతున్నట్టు డీసీపీ రశ్మి పెరుమాళ్ పేర్కొన్నరు. ఇది ఇలా ఉంటే సృష్టి వ్యవహారం తో ఖమ్మం కు లింకులు ఉన్నట్లు తెలుస్తోంది.అందులో వైరారోడ్డు సమీపం వెనుక వైపు వరుసలోని ఒక ఆసుపత్రి కి, మయూరి సెంటర్ సమీపం లోని మరో అస్పటత్రికి కి లింకులు ఉన్నట్లుగ తెలుస్తోంది.

**ఖమ్మం**
**కు లింక్ ఇలా**

ఉమ్మడి ఖమ్మం,మహాభూబాద్ జిల్లా కు చెందిన గిరిజను లు టార్గెట్ గ నగరం లోని ప్రముఖ అస్పత్రి 5 వ ఫ్లోర్ లో డాక్టర్ నమ్రత కార్య కలాపాలు నిర్వహించి నట్లు తెలిసింది.వైరారోడ్డు లో ప్రస్తుతం టి స్థాల్ లో పని చేస్తున్న సౌమ్య(99.....64) గతం లో ఒక మహిళ డాక్టర్ ఇంట్లో వంట మనిషిగా చేసారు. ఆ డాక్టర్ తో ఉన్న సమందు లుతో ఆమె సరోగసి బ్రోకర్ గ మారారు..శివ (80......91)1 అనే మరో హెూటల్ వర్కర్ ని ఏజెంట్ గ పెట్టుకొని ఇబ్బందు ల్లో ఉన్న మహిళ ల కు ఎర వేసి.సరోగసి కోసం "అండా " లు సేకరిస్తున్నారు.ఈ మేరకు టి మీడియా బృందం చేసిన పరిశీ లన లో వెల్లడి అయింది.ఐవి ఎఫ్ అస్పత్రి కి ఖమ్మం లో అనుమతి పొందిన ఆ డాక్టర్ 8 నెలలు గ హైద్రాబాద్ కి మకామ్ మార్చారు.ఖమ్మం అప్పుడప్పుడు రావటం ఓపి చూసి వెళ్ళటం చేస్తున్నరు.ఇక్కడ అస్పత్రి పరికరాలు సిబ్బంది అందరు ఉన్నారు.వారికీ వేతనాలు వెనుక సరోగసి వ్యవహారం ఉన్నట్లు తెలుసలాస్తోంది.

**నిందితుల్లో మహిళలే ఎక్కువ!**

సృష్టి కేసులో సరోగసీ, చైల్డ్‌ట్రాఫికింగ్‌కు సంబంధించిన వ్యవహారంలో ఏజెంట్లుగా, సబ్‌ఏజెంట్లుగా చేసిన వారు ఎక్కువ మంది మహిళలేని డీసీపీ తెలిపారు. చాలామంది అండాలు అమ్ముకున్న వారు కూడా ఉన్నారని చెప్పారు. ఈ కేసులో విశాఖపట్నంలోని డాక్టర్ విద్యుల్లత, డాక్టర్ పులుమూరు ఉషాదేవి, డాక్టర్ వాసుపల్లి రవిని అరెస్ట్ చేసినట్టు డీసీపీ రశ్మి పెరుమాళ్ పేర్కొన్నారు. ఈ కేసులో ధనశ్రీ సంతోషి ప్రధాన ఏజెంట్ కాగా, మరికొందరిని సబ్ ఏజెంట్లుగా పెట్టుకుని నెట్‌వర్క్‌ను విస్తరించినట్టు చెప్పారు. సరోగేట్‌గా, అండదానం ఇచ్చేవారిగా కొందరు మహిళలు నటించారని, ల్యాబ్ టెక్నిషియన్లు, ఫార్మా వర్కర్లు కూడా కీలక పాత్ర పోషించారని చెప్పారు.

మిగతా 3లో






### హైవేపై ఘర్షణలో

# ఏడుగురి అరెస్ట్

**• నగర ఏసీపీ రమణమూర్తి**

**టీ మీడియా,ఆగస్టు 14, ఖమ్మం :** ఖమ్మం–రాజమండ్రి హైవేపై ఘర్షణకు పాల్పడిన ఘటనలో నగర పోలీసులు తీవ్రంగా స్పందించారు. ఈమేరకు నగర ఏసీపీ రమణమూర్తి ఓ ప్రకటన విడుదల చేశారు. మద్యం మత్తులో ఇరువర్గాలు రెచ్చిపోయి పరస్పర దాడులకు తెగబడిన ఈ ఘటనలో మొత్తం 11 మందిపై కేసులు నమోదు చేసి, ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. మంగళవారం రాత్రి జరిగిన ఈ ఘటన పూర్వాపరాలను ఏసీపీ ఈ సందర్భంగా వివరించారు.ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురంలో మద్యం తాగిన మత్తులో రాకేష్ అనే వ్యక్తి రోడ్డుపై అడ్డంగా పడుకోవడంతో అతని భార్య దుర్గా భవానితో సమీపంలో దుకాణం నడుపుతున్న కవిత, వేణుగోపాల్ వారించడంతో గొడవ మొదలైందన్నారు. ఈ గొడవకు పాత కక్షలు కూడా తోడు కావడం, కొంతమంది ఆకతాయిలు జత కావడంతో పరస్పరం దాడులు చేసుకున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఆకతాయిల బ్యాచ్ పెట్రోల్ తెచ్చి షాపు ఎదుట వున్న వస్తువులపై పెట్రోల్ పోసి నిప్పు అంటించగా పక్కన పార్క్ చేసిన స్కూటీ పాక్షికంగా తగలబడిందని ఏసీపీ తెలిపారు.దాడులకు పాల్పడిన ఘటనకు సంబంధించి పరస్పరం ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోగా, ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి విచారణ అనంతరం

మిగతా 3లో



### డబుల్ బెడ్ రూమ్‌కు

# ఆన్ లైన్ ర్యాండమైజేషన్

**• జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా,ఆగస్టు 14,కామేపల్లి** :లబ్ధిదారులకు ఆన్ లైన్ ర్యాండమైజేషన్ ద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి కామేపల్లి మండలం పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లోని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్

మిగతా 3లో



# వదలని వాన

**• రాకపోకలకు అంతరాయం**

**• సహాయక చర్యలు ముమ్మరం**

**టీ మీడియా ,ఆగస్టు 14 ,ఖమ్మం బ్యూరో:** వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే ఖమ్మం నగరంతోపాటు దాని పరిసర మండలాల్లో బుధవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సుమారు నాలుగు గంటల వరకూ ఎడతెరిపి లేకుండా కురిసిన



కుండపోత వర్షం జడివానను తలపించింది. దీంతో ఆ సమయంలో నగరంతోపాటు ఆయా మండలాల్లో జనజీవనం స్తంభించింది. రోజంతా ముసురులా కురిసిన వర్షం.. మధ్యాహ్నం నుంచి దంచికొట్టడంతో ఎక్కడివారక్కడ నిలిచిపోయారు. మంగళవారం నుంచి కూడా మోస్తరు వర్షం కురిసింది. ఆయా ప్రాంతాల్లో కురిసిన వర్షానికి వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.జిల్లాలోని పెనుబల్లి, కూసుమంచి, భద్రాద్రి జిల్లా జూలూరుపాడు, చుంచుపల్లి మండలాల్లో కూడా వ్యాప్తంగా బుధవారం ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. వర్షపు నీటి కారణంగా ఖమ్మం నగరంలో

మిగతా 3లో

## వివాహిత ఆత్మహత్య



**టీ మీడియా, ఆగస్టు 14 ,పాలేరు ప్రతినిధి:** తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామపంచాయితీ పరిధిలోని గోపాలపురం గ్రామానికి చెందిన కోసూరి త్రివేణి భర్త పేరు మదార్, వయస్సు 30 సం"లు ,కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఆమెకు పెళ్ళై ఇద్దరు సంతానం కలరు. ఆమె గత రెండు సంవత్సరాల నుండి విపరీతమైన కడుపు నొప్పితో బాధపడుతున్నది. ఎంతకు కడుపు నొప్పి తగ్గకపోవడంతో బాధను తట్టుకోలేక ,మానసికంగా వేదన చెందుతూ, తీవ్ర మనస్తాపంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో తన ఇంట్లో చీరతో ఉరి వేసుకొని వుండగా ఇంటి పక్కన ఉన్న గడ్డికొప్పుల సుజాత ధర్మయ్య లు ఆమెను చూసి కిందకు దించి చూడగా అప్పటికే చనిపోయివున్నదని , గమనించి త్రివేణి భర్త మదార్ కు ఆమె తల్లి అయిన పొట్లపల్లి రాధమ్మకు తెలియపరచగా ఆమె వచ్చి చూసిన తర్వాత పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయడం జరిగింది. మేరకు ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసుకొని , పంచనామా చేసి శవపరీక్ష కొరకు ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ప్రతి గ్రామాన్ని క్షేత్రస్థాయిలో పోలీస్ పరిశీలన



**టీ మీడియా ఆగస్టు 14 ముదిగొండ** :రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు వర్షాల తీవ్రత ఉండటంతో ముదిగొండ మండల నిన్న కురిసిన భారీ వర్షాలు నేపథ్యంలో మండల పరిధిలో పలు గ్రామాలలో వాగులు, చెరువులు నిండి రోడ్లపై ప్రవహిస్తూ ప్రయాణికుల రాకపోకలను ప్రమాదకరంగా మారడంతో ముదిగొండ ఎస్.ఎచ్.ఓ సిఐ వడ్డేపల్లి మురళి ఆధ్వర్యంలో ప్రజల భద్రతకై ప్రత్యేకంగా పోలీస్ బృందం ఏర్పాటు చేయడం జరిగింది.పోలీస్ శాఖ అలర్ట్ అయ్యి ప్రమాదకరంగా వున్న రాకపోకలపై ప్రజలను చేరవేసే పనిలో క్షేత్రస్థాయిలో పనిచేస్తుంది. సీఐ వడ్డెపల్లి మురళి సూచన తెలియజేస్తూ ప్రజలు భద్రతగా ఉండాలని, ఏమన్నా ఇబ్బందులకు గురి అయితే 100 కాల్ చేస్తే పోలీస్ శాఖ ఎప్పుడూ మీకు సేవలందిస్తుందని తెలియజేశారు.

## పుచ్చకాయల గురవమ్మ మృతి

**-కూనంనేని, బాగం సహా పలువురి నివాళి**

**టి మీడియా ,ఆగస్టు 14, కామేపల్లి** :మండల సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు సతీమణి, సిపిఐ సీనియర్ సభ్యురాలు పుచ్చకాయల గురవమ్మ (63) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం ఆసుపత్రిలో మృతిచెందారు. ఆమె గత కొంత కాలంగా –మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నారు. మృతురాలికి భర్త వెంకటేశ్వర్లు, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గురవమ్మ భౌతికాయానికి సిపిఐ నేతలతో పాటు పలువురు నివాళులర్పించారు. ఖమ్మంలో వెంకటేశ్వర్లు ఇంటి వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు భౌతికాయం పై అరుణ పతాకాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో –సిపిఐ నాయకులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మి, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మాజీ ఎంపిటిసి సభ్యులు –నల్లమోతు లక్ష్మయ్య, కార్పొరేటర్ చావా నారాయణరావు, రోటరీ క్లబ్ అధ్యక్షులు వల్లభనేని రామారావు తదితరులు ఉన్నారు.

## వంతెన ప్రారంభించిన ఎమ్మెల్యే

**టి మీడియా, ఆగస్టు 14,పినపాక ప్రతినిధి:** అశ్వాపురం మండల పరిధిలోని గొల్లగూడెం పంచాయతీ సర్వాయిపాడు గ్రామం సమీపంలో 1.30 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన వంతెన, అప్రోచ్ రోడ్డును గురువారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్వాయిపాడు బంజర గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వంతెన నిర్మాణంతో సర్వాయిపాడు బంజర గ్రామస్తుల కష్టాలు తీరాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆవుల రవి, తెల్లం వీరభద్రం, తహసిల్దార్ మణిధర్, ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్, ఎంపీఓ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.



# యాదవ రెజిమెంట్ కలశ యాత్ర



**- పండితాపురం వద్ద స్వాగతం**

**టి మీడియా ,ఆగస్టు 14, కామేపల్లి** :యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని,యాదవులకు, జనాభాపరంగా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు సమస్యలపై పోరాడాలని యాదవులను ఉద్దేశించి అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకలమల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, ప్రోగ్రాం కన్వీనర్ సి కిరణ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో బీహార్ లోని పాట్నా నుండి చేపట్టిన యాదవ రెజిమెంట్ కలశ యాత్ర కు కామేపల్లి , మండలం పండితాపురం గ్రామం వద్ద

మేళతాళాలతో, యాదవ సాంప్రదాయ మైన గంగిరెద్దులాట, కోలాట నృత్యం, పొడ పత్రపు బేరి నాదాలతో, వందలాదిమందితో ర్యాలీతో స్వాగతం నిర్వహించారు. పండితాపురం నుండి ఇల్లందు మెయిన్ రోడ్ లోనే కొత్త లింగాల కోట మైసమ్మ గుడి వద్దకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమం నిర్వహించి, తగాంతరం మహబూబాద్ జిల్లా సరిహద్దు డోర్నకల్ వరకు ర్యాలీ కొనసాగిందిఉత్తర భారత దేశంలో ఇతర బీసీ కులాలను కలుపుకొని యాదవులు రాజ్యాధికారాన్ని శాసిస్తున్నారని, అగ్రకులాల రాజకీయ చదరంగంలో, పావులుగా మారవద్దని, బీసీలలో అధిక సంఖ్య బలం ఉన్న మనమే శాసించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ్ విజన్ నిర్వాహకులు రాజశేఖర్ యాదవ్ నక్క మహేష్ యాదవ్బోన బోయిన పాపయ్య, మంద నాగేశ్వరరావు, దొంతబోయిన ఉపేందర్, అంగడాల నరసింహారావు, కాకన బోయిన నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, కనక బండి విజయలక్ష్మి, మేకల నాగేశ్వరరావు, రాయల వీరన్న, అడ్డగోడ ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు, డేగల ఉపేందర్, తెల్లబోయిన రమణ, సత్తి వీరబాబు, జక్కుల బ్రహ్మయ్య మేకల అశోక్ గడ్డం శ్రీను, మేకల మల్లికార్జునరావు, బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు కేతబోయిన రాంబాబు, కానబోయిన బిక్షం చిన్నబోయిన వీరబాబు సత్తి చిట్టిబాబు, పాటిబండ్ల ప్రసాదు, శీలం పుల్లయ్య మేకల లక్ష్మీనారాయణ, బండి ఎల్లయ్య చల్ల మల్లయ్య సోమనబోయిన మల్లికార్జునరావు, చింతల వెంకయ్య అరవ లాల్ కృష్ణ, మరియు తదితర యాదవులు, ఇతర బీసీ ఎస్సీ ఎస్టీ కులాల వారు వందలాదిమందిగా భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ది హిందూ జి.ఎన్.రావుకు గోల్డ్ మెడల్



**టి మీడియా,ఆగస్ట్ 14,ఖమ్మం:** ది హిందూ సీనియర్ ఫోటోగ్రాఫర్ జి ఎన్ రావుకు 186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి వారి సౌజన్యంతో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీలో ఫోటో జర్నలిజం లో బెస్ట్ ఫోటోగ్రఫీలో గోల్డ్ మెడల్ తో పాటు క్యాష్ అవార్డ్ గెలుచుకున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ పోటీల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేకమంది ఫోటో జర్నలిస్టులు పోటీపడ్డారు. ఈ పోటీల్లో ఫోటో జర్నలిజం విభాగంలో ఫస్ట్ బెస్ట్ అవార్డును జి ఎన్ రావు సాధించారు. ఈ అవార్డును ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఈనెల 19న ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, జనసేన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, మాజీ పార్లమెంటు సభ్యులు గోకరాజు గంగరాజు చేతుల మీదుగా ఈ అవార్డును విజయవాడలో అందుకోనున్నారు.ఈ సందర్భంగా తను ఎంపిక చేసిన ఫోటోగ్రఫీ కాంటెస్ట్ చైర్మన్ టి శ్రీనివాస్ రెడ్డి కి జి ఎన్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**టీ.మీడియా,ఆగస్టు14,చింతూరు:** స్వాతంత్ర వేడుకల్లో భాగంగా గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు దేశభక్తిని చాటుతూ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. రత్న మాణిక్యం హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.కళాశాల ప్రాంగణం నుంచి చింతూరు మెయిన్ రోడ్ ఆర్టీసీ బస్టాండ్ వరకు విద్యార్థిని విద్యార్థులు జాతీయ జెండాలు నినాదాలతో ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించి జాతీయ పతాక ప్రతిజ్ఞ చేసారు. ర్యాలీ చింతూరు మండలంలోని మెయిన్ రోడ్ వీధుల గుండా సాగుతూ ప్రజల దృష్టిని ఆకర్షించింది.కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాతీయ పతాకం మన స్వేచ్ఛకు ప్రతీక, జాతీయ పతాకాన్ని గౌరవించడం ప్రతి పౌరుని కర్తవ్యం, మన దేశ ఐక్యత కోసం ప్రతివారు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.సాయికుమార్ మాట్లాడుతూ ప్రతి కార్యాలాయల పైన, ప్రతి ఇంటి పైన జాతీయ జెండా రెపరెపలాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్, సీనియర్ అధ్యాపకులు జి. , వెంకట్రావు, జి. హారతి, ఎస్. అప్పనమ్మ, కె. శకుంతల, కె. శైలజ, ఎం నాగ మోహన్ రావు, ఆర్ మౌనిక, బి. శ్రీనివాసరావు, పి మౌనిక, ఎస్ ఆనంద్, ఎన్ వివిఎస్ ఎన్ మూర్తి, శీనయ్య, సుబ్బారావు, కన్నయ్య విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





# జడల వెంకటేశ్వర్లు మృతి

**-మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి**

**టీ మీడియా,ఆగస్టు14, సింగరేణి (కారేపల్లి):** ఖమ్మం జిల్లా వైరా అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కారేపల్లి మండల నివాసి జడల వెంకటేశ్వర్లు గారి అకాల మరణం పట్ల మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కొద్ది రోజుల క్రితం ఖమ్మం కార్పొరేషన్ లో ఉద్యమకారులతో కలిసి డోకుమర్తి సుబ్బారావు ఇంటి వద్ద కలసినప్పుడు ఎంతో ఉత్సాహంగా మాట్లాడిన జడల వెంకటేశ్వర్లు ఇప్పుడు మన మధ్య లేరు అనే విషయం నమ్మలేకపోతున్నా అని నామ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయనతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం, కారేపల్లి మండల అభివృద్ధికి చేసిన కృషి ఎప్పటికీ స్మరణీయమని కొనియాడారు. తాను పదిహేను, పదిహేడవ లోక్‌సభల్లో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఎప్పుడైనా మండల సమస్యలు వచ్చినప్పుడు తనతో చర్చించి, పరిష్కారానికి కృషి చేసేవారని గుర్తుచేశారు.జడల వెంకటేశ్వర్లు మరణం బీఆర్ఎస్ పార్టీకి, అలాగే వైరా నియోజకవర్గానికి తీరని లోటు అని నామ అన్నారు. వారం రోజుల వ్యవధిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇద్దరు ఉద్యమకారులు అకాల మరణం చెందడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.జడల కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, నామ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



## బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ ర్యాలీ

**టీ మీడియా ,ఆగస్టు 14, కొణిజర్ల** :భారతీయ జనతా పార్టీ కొణిజర్ల మండల అధ్యక్షులు కవిడ మురళీకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద నుంచి తనికెళ్ల వరకు బైకుల తో తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్రం దినోత్సవం పురస్కరించుకొని కేంద్రం ప్రభుత్వ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎదురయ్యాలని పిలుపునివ్వడంతో అందరూ తమ ఇంటిపై జెండా ఎదురయ్యాలన్న కోరారు.స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతుందని సంతోషంగా వున ఆనాడు దేశం రెండు ముక్కలు కావటంతో విచారణ వ్యక్తం చేశారు. మనకి స్వతంత్రం సాదాసీదాగా వచ్చినది కాదు అని ఎందరో అశువులు భారీ తేగానే స్వతంత్రం సంపాదించు కో గలిగేమణి అమరుల త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సోమ దరియాసింగ్ , కవిడ రాంబాబు, నోముల జనార్ధన్, పొట్లపల్లి నాగార్జున, గాంధీ, శంకర్, కవిడ రాము తదితరులు పాల్గొన్నారు.

## పదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం



**టీ మీడియా,ఆగస్టు14, సింగరేణి (కారేపల్లి):**
సహకార సంఘాల పాలకవర్గం పదవీ కాలం పొడిగింపు పట్ల కారేపల్లి సోసైటీ పాలకవర్గం హర్షం వ్యక్తం చేసింది. సోసైటీలు, డీసీసీబీల పునర్వ్యస్తీకరణ జరుగుతున్న క్రమంలో ఎన్నికలు జరటం సాధ్యం కాదని ప్రస్తుతం ఉన్న పాలకవర్గం పదవి కాలం మరో 6 నెలలు పొడిగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపింది. దీనికి సంబంధించి జీవో నెం. 386ను విడుదల చేసినట్లు కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. పాలవర్గం పదవీకాలం పై సందిగ్ధత తొలగటంతో స్వాతంత్ర్యదినోత్సంలో జాతీయ జెండా ఎగరవేయటానికి చైర్మన్లకు అడ్డంకులు తొలిగాయి.



## కారు డిసిఎం ఢీ ఐదుగురికి గాయాలు

**టీ మీడియా, ఆగస్టు 14 ,కామేపల్లి :** మండలంలోని పండితాపురం గ్రామం వద్ద ఖమ్మం - ఇల్లందు ప్రధాన రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి ఎస్సై సాయి కుమార్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని బల్లేపల్లి ప్రాంతానికి చెందిన ఐదుగురు ముచ్చర్ల గ్రామంలోని వివాహ కార్యక్రమానికి టీఎస్ 04 ఎఫ్ 0 1 02 కారు లో బయలుదేరి వస్తుండగా పండితాపురం గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై ఇల్లందు నుండి ఖమ్మం వెళ్తున్న టీఎస్ టీబి 8390 నెంబర్ గల డీసీఎం వాహనం ఎదురు ఎదురుగా ఢీకొన్నాయి. దీంతో కారు లో ఉన్న టీచర్లు బానోత్ చిట్టిబాబు, ఇస్లావత్ కవిత కుమారి, వారితో పాటు భూక్యా విజయ, ధారావత్ విజయ, బానోత్ సుశీల తీవ్రంగా గాయపడ్డారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను 108 ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. రోడ్డుపై ధ్వంసమైన వాహనాలను పక్కకు తొలగించి ట్రాఫిక్ ను పునరుద్ధరించారు. డీసీఎం డ్రైవర్ భూక్యా హరి ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు ఎస్సై విలేకరులకు తెలిపారు.

## హైవేపై ఘర్షణలో

ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామన్నారు. మరో ఇద్దరు హాస్పటల్ లో చికిత్స పొందుతున్నారని, ఇంకో ఇద్దరు పరారీలో ఉన్నట్లు ఏసీపీ రమణమూర్తి వివరించారు. రుడావత్ దుర్గా భవానీ ఫిర్యాదుపై %ూా%1 గోపాల్, %ూా%2 వేణు,%ూా%3 వినోద్,%ూా%4 లక్ష్మి, %ూా%5 కవితలపై, బానోత్ వేణు ఫిర్యాదుపై నమోదైన కేసులో %ూా%1 రాకేష్,%ూా%2 శ్రీనాధ్, %ూా%3 మహేష్ %ూా%4 ఉమేష్,%ూా%5 వరుణ్ తేజ,%ూా%6 కార్తీక్ లపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

**పోలీసులు అరెస్ట్ చేసిన వ్యక్తులు**

కాగా మాదక ద్రవ్యాలు ఏమైనా స్వీకరించారా? లేదా? అనే విషయాన్ని తెలుసుకునేందుకు గంజాయి కిట్ ద్వారా నిందితులందరికీ మూత్ర పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఘర్షణకు దిగినవారిలో నిందితులెవరూ గంజాయి. మాదక ద్రవ్యాలు తీసుకోలేదని నిర్ధారణ జరిగినట్లు చెప్పారు. గంజాయి తీసుకునే వ్యక్తుల స్థితిని 15 రోజుల వరకు మూత్ర పరీక్షలలో తెలుసుకునే అవకాశం వుంటుందని ఏసీపీ ఈ సందర్భంగా తెలిపారు. ఇటువంటి ఘటనలు జరిగిన సందర్భాల్లో ఎలాంటి ఆధారాలు, నిర్ధారణ లేకుండా గంజాయి మత్తులో దాడులు చేశారని, సంబంధిత పోలీస్ అధికారుల వివరణ లేకుండా పత్రికల్లో ప్రచురించి ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని ఏసీపీ రమణమూర్తి ఈ సందర్భంగా సూచించారు.

## నేరాల సృష్టి ( మొదటిపేజీ తరువాయి)

మగబిడ్డకు రూ.4.5 లక్షలు, ఆడబిడ్డకు రూ.3 లక్షల ధర నిర్ణయించారని రశ్మి పెరుమాళ్ తెలిపారు.

**నమ్రతది నేరచరిత్రే**

సృష్టి సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతపై గతంలో గోపాలపురం, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరులలో 15 క్రిమినల్ కేసులు నమోదైనట్టు డీసీపీ తెలిపారు. ప్రస్తుతం నమ్రత బ్యాంక్ ఖాతాను నిలిపివేశామని, ఇతర ఆర్థిక వ్యవహారాలపై దృష్టిపెట్టామని చెప్పారు. గైనకాలజిస్ట్ డాక్టర్ సూరి శ్రీమతి పేరుపై ఉన్న లైసెన్స్ నంబర్, లెటర్‌హెడ్స్‌తో నమ్రత అక్రమాలు చేశారని, ఆమె ఫిర్యాదు చేయడంతో మరో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. నమ్రత కుమారుడు జయకృష్ణపై బార్ అసోసియేషన్‌కు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. కేసు తీవ్రత నేపథ్యంలో సీసీఎస్ సిట్‌కు అప్పగించినట్టు చెప్పారు. సమావేశంలో గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, గోపాలపురం డీఐ బీవీ కౌశిక్, ఎస్‌హెచ్‌వో మధుకుమార్, బోయిన్‌పల్లి డీఐ సర్దార్‌నాయక్, మారేడ్‌పల్లి ఎస్‌హెచ్‌వో వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కమ్యూనిస్టులే

**-భాగం హేమంత రావు**

**టీ మీడియా ,ఆగస్టు 14 ,కొణిజర్ల :**
కొణిజర్ల మండల కేంద్రంలో గురువారం సిపిఐ కొణిజర్ల గ్రామ శాఖ కార్యదర్శి స్వర్ణ రమేష్ అధ్యక్షతన బండారు పుల్లయ్య సంతాప సభలో పలువురు నాయకులు పాల్గొని ప్రసంగించారు. సంతాప సభలో భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు భాగం హేమంతరావు ప్రసంగిస్తూ పేద ప్రజలకు అండగా ఉండేది కష్టాల్లో భరోసాగా నిలిచేది కమ్యూనిస్టులేనని అన్నారు.

పేదల కష్టాలు తొలిగేది సమసమాజ స్థాపన జరిగినప్పుడేనని .ఆ సోషలిస్టు సమాజం కోసమే బండారు పుల్లయ్య తన వంతు పాత్ర పోషించి అమరులయ్యారని అన్నారు.నాయకులు అధికారం కోసం , పదవుల కోసం పార్టీలు మారుతుంటారని . కాని ఎటువంటి పదవుల కాంక్ష లేకుండా , రెక్కాడితే గాని డొక్కాడని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే బండారు పుల్లయ్య నిరంతరం పని చేశారని తెలిపారు. ఈ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులుగా ప్రజలకు నిరంతరం సేవ చేసినటువంటి అమరులు కామ్రేడ్ దొండపాటి వెంకయ్య , మెహబూబ్ అలీ , బోడపోతుల రాంబ్రహ్మం , బండారు హనుమంతు వంటి అనేకమంది నాయకులతో పని చేశారని గ్రామ అభివృద్ధిలో, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా రైతుల అభ్యున్నతి కోసం కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతు బండారు పుల్లయ్య నిరాడంబరుడని కష్టజీవి అని వారి ఆశయాల సాధన కోసం వారి బాటలో పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, దొండపాటి రమేష్ , తాటి వెంకటేశ్వర్లు, జిల్లా అఖిలభారత మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు ఏపూరి లతా దేవి , పోటు కళావతి, తాటి నిర్మల సిపిఐ కొణిజర్ల మండలం కార్యదర్శి గడల భాస్కర్ రావు , సిపిఎం నాయకులు కొప్పుల కృష్ణయ్య , తాళ్లపల్లి కృష్ణ , కొణిజర్ల గ్రామ మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు , బిఆర్ఎస్ నాయకులు బోడపోతుల బాబు సిపిఐ నాయకులు పి.వి రావు, తనికెళ్ల గ్రామ శాఖ కార్యదర్శి యాస వెంకటేశ్వరరావు, తండు సోమయ్య , తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, గడల శ్రీను కంపసాటి వెంకన్న, కట్ల సత్యం బొడపోతుల లక్ష్మయ్య , చింతల ఆదినారాయణ , అడపా బాబు , బండారు మల్లికార్జున్ , రాంబాబు , వెంకట కృష్ణ ప్రసాద్ , బండారు పుల్లయ్య కుమారుడు బాలకృష్ణ, కుమార్తెలు, గ్రామ ప్రజలు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్‌కు

ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి పింజరమడుగు, ముచ్చర్ల ప్రాంతాల్లో నిర్మించి చాలా రోజులుగా పెండింగ్ ఉన్న 40 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేయడం జరిగిందని అన్నారు. నేడు జరిగిన అలాట్ మెంట్ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా అలాట్ చేసిన ఇండ్ల పట్టాలను త్వరలో స్థానిక ఎమ్మెల్యే, మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేస్తామని అన్నారు. పింజరమడుగు గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను, ముచ్చర్ల గ్రామంలో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు గతంలోనే లబ్దిదారుల ఎంపిక పూర్తి చేశామని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని, ఏ లబ్దిదారుడికి ఏ నెంబర్ ఇండ్లు కేటాయించాలనే అంశం పూర్తి పారదర్శకంగా ఎటువంటి పైరవీలు లేకుండా ఆన్ లైన్ ద్వారా కేటాయించామని అన్నారు. ఈ సమావేశంలో కామేపల్లి తహసీల్దార్ సుధాకర్, పింజరమడుగు, ముచ్చర్ల డబుల్ బెడ్ రూం లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం

1 .తే.గీ.
మూడు రంగుల మనజెండ మురియు చుండ
గగనమందున ఎగురుచూ ఘనత చాట
భరతవీరుల త్యాగము భావియందు
దేశ ఔన్నత్య,స్వేచ్ఛను తెలుపుచుండు
2 .తే.గీ.
సమర యోధుల గన్న సంగ్రామ సీమ
ఉద్యమాలకు ఊపిరిలూదు ధరణి
త్యాగధనులకు నిలయమీ స్వర్గ భూమి
అందుకోవమ్మ భారతీ హారతులను
3 .తే.గీ.
ఎందరో గుండ్ల వర్శమ్ము కెదురు నిలిచి
అమరవీరులు దేహాలనాహుతిచ్చి
ఆత్మ బలిదానముల వల్ల అమరు లవగ
అవని భారతి స్వేచ్ఛగా అవతరించె
4. తే.గీ.
అన్నిరంగాలలో స్త్రీలు అడుగు పెట్టి
పురుషులకు సాటి, స్ఫూర్తిగా పోరు సలిపి
సబలలై ఖడ్గధారులై సమరమందు
శత్రువుల నుత్తరించిరి చేవగలిగి
5. ఆ.వె.
అన్ని మతముల నిల ఆదరించుచుండు
అన్ని జాతులకును అండ నుండు
అన్ని మతములిచట ఆదరణీయమై
మానవ హితమెంచు మంచి మతము
6 .తే.గీ.
ఆపదలకాలమందున ఆర్తి తోడ
కనికరించవలెననుచు కాళ్ళబడిరి
శత్రువైననుదయబూని శాంతపరచి
అలమటించెడి దేశాల కన్నమిడును
7.తే.గీ.
మాతృఋణముదీర్చెడి వీలు మనకు (మరల)రాదు
పుణ్యవశమున భరతాన పుట్టినావు
దేశమాతను గాపాడ తెగువజూపి
ప్రతిన బూనగ రారమ్ము భరత పుత్ర
8. తే.గీ.
సాదు భరత గోమాతను చంపనెంచి
కనికరములేక దయమాని కక్షబూనె
మోడిదెబ్బకు పాకుకు మూర్ఛవచ్చి
పాకు బలుపంత,పరువంత పారిపోయె
9. తే.గీ.
సోదరీమణుల నుదుటి సింధురమును
భద్రముగ నుంచ వీరుడై బాధ్యతెంచి
చలికి వణుకుతూ సరిహద్దు చక్కబెట్ట
రాటుదేలిన సైనికా రాజువీవు
10.తే.గీ.
ఏడు అబ్దముల ఎన్మిదేండ్ల నుండి
స్వేచ్ఛగాలులు పీల్చుచూ శక్తి పెంచి
అన్ని దేశాల కానంద మందజేస్తు
ఆధిపత్యము,గౌరవం అందుకొనెను

**కోట పెంటయ్య**
**విశ్రాంత భాషోపాధ్యాయులు**
**కారేపల్లి, ఖమ్మం జిల్లా**
**ఫోన్ నం.9014977041**

## వదలని వాన

డ్రైనేజీలన్నీ నిండాయి. వరదనీరు, మురుగునీరు కలిసి రోడ్లపై ప్రవహించింది. ఖమ్మం పాత బస్టాండ్ ఏరియాలో మోకాళ్ల లోతులో నీళ్లు చేరడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నగర శివారులోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

**జిల్లాలు కుండపోత**

జిల్లాలు కుండపోత వర్షాలకు అతలాకుతలమయ్యాయి. వాగులు, వంకలు ఉధ్ధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువులు అలుగు పారుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు ఇంకా వరద ముంపులోనే ఉన్నాయి. ప్రభావం ఎక్కుగా ఉన్నచోట్ల బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. వరద తీవ్రత దృష్ట్యా అధికారులు సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టారు.ఖమ్మంలోని మున్నేరు పరీవాహక ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. పెరుగుతున్న మున్నేరు వరద ఉధృత్తిని చూసి భయాందోళన చెందుతున్నారు. భారీ వర్షాల హెచ్చరికలతో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు మున్నేరు పరిసర ప్రాంతాల్లో సిద్ధంగా ఉన్నాయి. కూసుమంచి మండలంలో కురిసిన భారీ వర్షానికి జీళ్లచెరువు జలదిగ్బందంలో కూరుకుపోయింది. చెరువులు నిండడంతో వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది.

**నిలిచిపోయిన రాకపోకలు**

**సూర్యాపేట** జిల్లా మేళ్లచెరువు మండలం కందిబండ మీదుగా కోదాడ వైపు వెళ్లే రోడ్డుపై వరద ప్రవహిస్తోంది. పాలకవీడు మండలం కల్మెట్ తండా చింతవాగు దాటుతున్న క్రమంలో మూడు బైక్‌లు కొట్టుకుపోయాయి. హుజుర్ నగర్ మండలం బూరుగడ్డ చెరువు ఉధ్ధృతంగా ప్రవహిస్తోంది. నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి వాగుల్లో ప్రవాహం పెరిగింది. మిర్యాలగూడలోని రంగన్న కాలనీ, విద్యానగర్ కాలనీలలో రోడ్లపై వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వేములపల్లి మండలం లక్ష్మీదేవి గూడెం వద్ద వాగు పొంగడం వల్ల సూర్యాపేట భీమారం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. శెట్టిపాలెం వద్ద చిత్రపరకవాగు ఉధ్ధృతితో తుంగపాడు, అడవిదేవులపల్లి రామన్నపేటలో కొంత మేర పొలాలు ముంపునకు గురయ్యాయి. వరంగల్ జిల్లాను సైతం వరద వీడలేదు. ముంపునకు గురైన ప్రాంతాల్లో అధికారులు సహయక చర్యలు చేపడుతున్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం లక్ష్మిపురం వద్ద బండ్లవాగులో ఆశా వర్కర్ ఇర్ప లక్ష్మి గల్లంతై మృతి చెందారు. వాగులో స్థానికులు గాలించగా మృతదేహం లభ్యమైంది. పాలేరు రిజర్వాయర్‌కు వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువ జిల్లాల్లో భారీ వర్షం కురుస్తుండడంతో ఆ ప్రభావం పాలేరుపై పడుతోంది. దీంతో పది వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అధికారులు ప్రకటించారు. దీంతో వచ్చిన వరద నీటిని 214 గేట్లు ఎత్తి దిగువకు వదులుతూ బ్యాలెన్సింగ్ చేస్తున్నట్లు చెప్పారు. ఇరిగేషన్ ఎస్‌ఈ మంగళపుడి వెంకటేశ్వర్లు, డీఈ ఆనన్య, ఈఈ రత్నకుమారి తదితర నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో శిక్ష

**టి మీడియా, ఆగస్ట్ 14,కొత్తగూడెం లీగల్**
:గంజాయి అక్రమ రవాణా కేసులో వ్యక్తికి జైలు శిక్ష జరిమానా విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఎ%అ%డీపీఎస్ స్పెషల్ జడ్జి) ఎస్. సరిత గురువారం తీర్పు చెప్పారు కేసు వివరాలు ఇలా.. 2023 మార్చి 5 న పాల్వంచ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పరిధిలో ఏసీ ఎన్ఫోర్స్మెంటు ఖమ్మం అధికారి ముబిషార్ అహ్మద్ తనిఖీ చేస్తుండగా హనుమకొండ నివాసి జన్ను మనోహర్ హెూండా డియో స్కూటీ పై 7 కిలోల 250 గ్రాముల గంజాయి ప్యాకెట్లు అక్రమంగా తీసుకెళ్లి చూడగా జన్ను మనోహర్ కుమారు వద్ద రికవరీ చేసి పాల్వంచ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. గుర్నాథ్ కు హ్యాండోవర్ చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు .కోర్టులో ముగ్గురు సాక్షులను విచారించారు. వాదోపవాదాలు విన్న అనంతరం జెన్ను మనోహర్ కుమార్ కు రెండు సంవత్సరంల కఠిన కారా గార శిక్ష, రూ .20000/- జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు .